ప్రజాశక్తి
www.prajasakti.com



ట్రాఫిక్ డిసిపి షరీన్ బేగం ను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుంటున్న హోంమంత్రి అనిత

కన్న బిడ్డను కోల్పోవడం తీరని వేదన

- ట్రాఫిక్ డిసిపి షరీన్ బేగంను పరామర్శించిన హోంమంత్రి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డిసిపి షరీన్ బేగం కుమార్తె అఫీఫా (24) అకాల మరణం అత్యంత విషాదకరమని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విజయవాడలోని షరీన్ బేగం నివాసానికి వెళ్లిన హోంమంత్రి.. ఆమెను, కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించారు. కన్నబిడ్డను కోల్పోయిన తీవ్ర దుఃఖంలో ఉన్న షరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పారు. చీరాల టీచర్ వెళ్తున్న సమయంలో ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అఫీఫా ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే నిండు జీవితం ముగియడం అత్యంత బాధాకరమన్నారు. కన్నబిడ్డను కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా తీరని వేదనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న హోంమంత్రి, ప్రమాదంలో గాయపడిన వారి వివరాలపై ఆరా తీశారు. ఈ విషాద సమయంలో షరీన్ బేగం, ఆమె కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. అఫీఫా అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నేడు మోస్తరు వర్షాలు

- ఏపవిశు నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆవరేఖల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ఫలితంగా బుధవారం నాడు రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం ప్రభుత్వ ఆసుపత్రుల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, వీఐకే అంబేద్కర్ కోనసీమ, ఎస్ఏసిఎస్ ఆర్ నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు, ధరుములతో వర్షం పడే సమయంలో షరీన్ వెట్టి కింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడొద్దని సూచించింది.

పొగాకు రైతులకు కేంద్రం మొండిచేయి

- కేంద్రం వాటాగా రూ.10 బోనస్ కోరిన రాష్ట్రం
- ఒక పంటకిస్తే మిగతా పంటలకూ అడుతారంటూ తిరస్కరణ
- కిలోకు రూ.10తోనే సరిపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- పొగాకు బోర్డు వద్ద రూ.750 కోట్ల రైతుల డబ్బున్నా ఆదుకొనే చర్యలు శూన్యం

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

పొగాకు రైతులకు కేంద్రం మొండిచేయి చూపింది. కొనుగోళ్లు సజావుగా లేక నాలుగు నెలలుగా రైతులు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కొంత ఆలస్యంగానైనా స్పందించి పొగాకు రైతుల మార్కెట్ సమస్యల్ని స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పలుసార్లు సమీక్షలు చేశారు. తెరపైకి కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. వాటిని ఆచరణలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రం సాయం అశించింది. అందుకు కేంద్రం ససేమిరా అంది. దీంతో, పొగాకు రైతులకు ఇవ్వాల్సిన సాయంలో కోత పెట్టి రాష్ట్ర ప్రభుత్వమే తన నిధులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

పొగాకు మార్కెట్ సంక్షోభంలో ఉంది. గిట్టుబాటు ధర రాక బ్యారన్‌లకు రూ.నాలుగు లక్షల నుంచి ఐదు లక్షల వరకూ నష్టపోతామంటూ రైతులు ఇప్పటికే వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టారు. ఈ నెల పదిన జైల్‌భరో కూడా నిర్వహించారు. మరోవైపు



పొగాకు వేలం ఫొటో (ఫైల్)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనరత్న చేపట్టాయి. వ్యాపారులపై ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు చేసినా ధరలు పెరగలేదు. అరంభం నుంచీ ఇప్పటి వరకూ గరిష్ట ధర రూ.250కు మించలేదు. కనిష్ట ధరలు రూ.130కు పడిపోయాయి. లోగ్రేడుకు ఎంత ఇచ్చినీ స్పష్టత లేదు. రాష్ట్ర మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం కొంత ఆలస్యంగానైనా స్పందించి పొగాకు రైతుల మార్కెట్ సమస్యల్ని స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పలుసార్లు సమీక్షలు చేశారు. తెరపైకి కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. వాటిని ఆచరణలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రం సాయం అశించింది. అందుకు కేంద్రం ససేమిరా అంది. దీంతో, పొగాకు రైతులకు ఇవ్వాల్సిన సాయంలో కోత పెట్టి రాష్ట్ర ప్రభుత్వమే తన నిధులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

పొగాకు మార్కెట్ సంక్షోభంలో ఉంది. గిట్టుబాటు ధర రాక బ్యారన్‌లకు రూ.నాలుగు లక్షల నుంచి ఐదు లక్షల వరకూ నష్టపోతామంటూ రైతులు ఇప్పటికే వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టారు. ఈ నెల పదిన జైల్‌భరో కూడా నిర్వహించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఈ పది రూపాయలు ఇవ్వడానికి సిద్ధపడ లేదు. పొగాకు రైతులకు ఇస్తే రేపు కాఫీ, పత్తి, మిర్చి, ధాన్యం ఇలా... ఏ పంటకు ధర లేదో ఆ రైతులూ ఇదే తరహాలో అడిగితే ఎలా ఇవ్వగలమంటూ మెలిక పెట్టినట్లు, మీరే ఇవ్వుకోవాలని సలహా ఇచ్చినట్లు సమాచారం.

రూ.94 కోట్లకే పరిమితం కానున్న లోటు భర్తీ!

దీంతో, ధర లోటు భర్తీ రూ.20 నుంచి రూ.10కు తగ్గిపోయింది. పొగాకు రైతులు జాతీయ రహదారి దిగ్బంధనకు పిలుపునిచ్చిన ముందు రోజునే పొగాకు రైతులకు రూ.188 కోట్లు అంటూ జిఒ జారీ అయ్యింది. ఇప్పుడు ఆ కేటాయింపుల్లో సగానికి తగ్గిపోయాయి. రూ.94 కోట్లు రైతులకు అందుతాయి. లోగ్రేడుకు మాత్రమే ఈ ధర లోటు భర్తీ కింద రైతులకు లబ్ధి చేకూరనుంది. కిలోకు పది రూపాయల లెక్కన ఒక క్వింటాలుకు మొత్తం రూపాయలు రైతులకు దక్కునున్నాయి. కేంద్రం నుంచి ఎటువంటి సాయమూ లేదు. రైతుల నుంచి పెనాల్టీల రూపేణా వసూలు చేసిన రూ.750 కోట్లు పొగాకు బోర్డు వద్ద ఉన్నాయి. వాటిని కొంత కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రులు సూచించినా ఫలితం లేకుండాపోయింది. వట్టి లేని రుణం రూ.50 వేలు ఇస్తామని కేంద్రం చెప్పింది. రుణం తీసుకునేందుకు రైతులు ఆసక్తిగా లేరు. దీనివల్ల మార్కెట్‌కు ఉపయోగం లేదని, ధరలు రావని వారు అంచనా వేసుకున్నారు. ఇప్పటి వరకూ కొనుగోలు చేసిన పొగాకుకు లభించిన ధరల వల్ల ఎటూ నష్టం వస్తోందని, ఇక సంబంధం లేకుండా పొగాకుకైనా ధరలు రావాలంటే సమాజ్, ఎస్టీసీలను రంగంలోకి దించాలని ఆదుకునే దిశగా ఆర్థిక చర్యలేవీ. వ్యాపారులపై ఒత్తిడికి కూడా ప్రయత్నం కనిపించడం లేదు. దీంతో, ఆందోళనలో పొగాకు రైతులు ఉన్నారు. తమను నష్టాల నుంచి గట్టెక్కించాలని కోరుతున్నారు.



నిరసన తెలుపుతున్న రైతులు

సాగునీరు ఇవ్వాల్సిందే

- ఏలూరు - కైకలూరు రోడ్డును దిగ్బంధించిన కృష్ణా డెల్టా రైతులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతులు మాదేపల్లి వద్ద ఏలూరు - కైకలూరు రోడ్డును దిగ్బంధించారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం ఆగపూడి వద్దకు చేరుకున్నారు. వీరికి సంఘీభావంగా ఆగపూడి సర్పంచ్ ఎం.వి.ఎస్.ఎన్.చక్రవర్తి ఆధ్వర్యంలో పలువురు నాయకులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణా డెల్టా రైతులు పట్ట రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవసాయరిస్థానంను ఆగపూడ వద్దకు చేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరిచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రకాశం బ్యారేజీకి పెద్ద ఎత్తున వరద వస్తోందని, ఈ నీటిని కృష్ణా డెల్టా సాగుకు ఇస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. అయినా, కొన్ని కొన్నాళ్లకు ఇంకా సాగునీరు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఏలూరు రూరల్ మండలంలోనే పది వేల ఎకరాల కృష్ణా ఆయకట్టుకు పొణంగి పుంత కాలువ ద్వారా గోదావరి జలాలు అందించే అవకాశం ఉందన్నారు. ఈ కాలువకు వెంటనే నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పట్టిసీమ నీటిని దాదాపు 20 టిఎంసిలు కృష్ణాకు మళ్లించిన కృష్ణా డెల్టా శివారు భూములకు సాగునీరు అందించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. నారుమళ్లు ఎండిపోతున్నాయని, నాట్లు వేసిన చేలకు నీరు అందుకు లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగునీరందించి రైతాంగాన్ని ఆదుకోని పక్షంలో ధర్నాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుంకర వారి తోట తడికర గ్రామాల రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై పోలీసుల వేధింపులు ఆపాలి

- సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఐటియు రాజమహేంద్రవరం నాయకత్వంపై పోలీసుల వేధింపులకు పాల్పడటాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను తక్షణమే నిలిపివేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నరసింగరావు, ఎవి నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 10న దేశవ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో మరుగ్గా పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వపన్‌కుమార్‌ను అదే రోజు అర్ధరాత్రి అరెస్టు చేసిందుకు స్థానిక పోలీసులు ప్రయత్నించడాన్ని తప్పుబట్టారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కుపై పోలీసుల ద్వారా దాడి చేయడం సరికాదని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయరిస్థానంను విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న దేశవ్యాప్తంగా జైల్ భరో నిర్వహించగా, రాష్ట్రంలో 100కు పైగా కేంద్రాల్లో కార్మికులు, కర్షకులు విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా, ఏళ్ల తరబడి కసిన వేతనాల సవరణ చేపట్టకపోవడం ద్వారా కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. కార్మికుల తరపున ప్రశ్నిస్తున్న కార్మిక సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు, నిర్బంధాలతో సిఐటియు చావకతార్పిన్ ప్రభుత్వపెట్టాలని ప్రయత్నిస్తే చెనిక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంపై టిడిపి కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని, లేకుంటే మరింత పెద్దయెత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే నాయకులపై అక్రమ కేసులు పెట్టి ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు.

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 'శక్తి' కమిటీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల స్వయం పాలన, వారి హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు 'శక్తి' కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామసభ నాలుగు కమిటీలను ఏర్పాటు చేయనుంది. గ్రామసభ అవగాహన, హక్కుల కమిటీ, వనరుల ప్రణాళిక, సమీకరణ కమిటీ, పంచగుల్ల, సాంస్కృతిక, క్రీడల కమిటీ, సంక్షేమ, విద్యా కమిటీలను ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలిచ్చారు. ప్రతి కమిటీలో 10 నుంచి 15 మంది సభ్యులుండాలని, కనీసం 50 శాతం మంది మహిళకు స్థానం దక్కేలా చూడడంతో పాటు, గ్రామంలో ఉండే ప్రత్యేకరుగా బలహీన గిరిజన తెగలకు, యువతకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. కమిటీలను గ్రామసభ ట్యాగింగ్, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, సహజ వనరుల పరిరక్షణ, గిరిజన పండగలు, కళలు, సంస్కృతులపై పరిరక్షణ, గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్, పర్యాటకాభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. అలాగే అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఆరోగ్య ఉపకేంద్రాల పర్యవేక్షణ, గిరిజన పిల్లల పాఠశాల ప్రవేశాలు, పోషకాహారం, టీకాలు, ఉపకార వేతనాలు, పనితీ గృహాలు, సంక్షేమ పథకాల అమలును సంక్షేమ, విద్యా కమిటీ పర్యవేక్షిస్తుంచనుంది. కమిటీలకు జిల్లా యంత్రాంగం శిక్షణ ఇవ్వనుందగా, గిరిజన సంక్షేమశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, ఐటిడిఎలు కలిసి శిక్షణ మాద్యాన్ని రూపొందించనున్నాయి.

Altum Credo Home Finance

జిల్లాలు ప్రకటన మాత్రమే ఫైనాన్స్ (ప్రైవేట్ లిమిటెడ్)
సమాజం కార్యాలయం: అంకుష్ పురం, ప్లాట్ నం. 7, కట్టకింది బస్టరియం, ఇంద్రకీలాద్రి, కుమారగిరి, పూడి - 410005. మంగళగిరి (జంగిరిపేట).

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (రూల్స్, 2002)(రూల్ 3(1) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(రూల్ 3(1) ప్రకారం అథారైజ్డ్ ఆఫీసర్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (రూల్స్, 2002 యొక్క